## అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు

# రేగాతోనే సాధ్యం

### రేగన్న గెలుపుతోనే వెలివాడల్లో వెలుగులు

- అభివృద్ధికి పట్టం కడదాం..
- దళితుల బతుకులు మార్చుకుందాం..
- పినపాక నియోజకవర్గంలో దళితులందరికీ దళితబందు
- బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి
- దళితుల ఆత్మగౌరవానికి పెద్దపీట వేసిన నాయకుడు రేగా కాంతారావు
- మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల రవీందర్
- దళిత సంఘాల నాయకులతో కలిసి బూర్గంపాడు మండలంలో ప్రత్యేక సమావేశం
- సొంపల్లిలోని బహుజనులతో కలిసి మాటామంతీ..



**బూర్గంపాడు, నవంబర్26(కెరటం ప్రతినిధి)**

పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మారుమూలన ఉన్న ఏజెన్సీ ప్రాంతాన్ని తెలంగాణ చిత్రపటంలో అభివృద్ధిలో శిఖరాగ్రాన నిలిపిన రేగా కాంతారావుకు మద్దతుగా నిలుద్దామని, బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి దళితుల బతుకులు మార్చుకుందామని, రేగన్న గెలుపుతోనే వెలివాడల్లో వెలుగులు నిండుతాయని, పినపాక నియోజకవర్గంలో దళితులందరికీ దళితబందు ప్రకటించి బడుగుల బతులకు మార్చేందుకు రేగా కాంతన్న శ్రమిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి తెలిపారు. దళిత సంఘాల నాయకులతో కలిసి బూర్గంపాడు మండలంలో ప్రత్యేక సమావేశం ఆదివారం నిర్వహించారు. సొంపల్లిలోని దళిత వాడల్లో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కర్నే మురళి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం సాధించిన నాటి నుంచి దళితుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయి తప్ప వారి ఆర్థికంగా.. ఆత్మగౌరవంతో జీవించేందుకు కృషి చేసిన ప్రభుత్వాలు లేవన్నారు. దళితుల సంక్షేమానికి కట్టుబడిన సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని తీసుకువచ్చి... కుటుంబానికి రూ.10లక్షల చొప్పున వందశాతం సబ్సిడీతో అందజేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో రేగా కాంతన్నను గెలిపించుకుంటే నియోజకవర్గంలోని దళితులందరికీ దళితబంధు అమలు కానున్నదని, మరోసారి ఆలోచన చేసి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

అనంతరం మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గ కేంద్రమైన మణుగూరు నడిబొడ్డున దళితుల ఆత్మగౌరమైన టువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలువెత్తు కాన్య విగ్రహం, అంబేద్కర్ కమిటీ హాల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేస్తున్నారని, దళితుల ఆత్మ గౌరవాన్ని కాపాడారని, అదేవిధంగా దళిత బంధు ఇచ్చి దళితుల ఆర్థిక తోడ్పాటు దోహదం చేశారని, ఉచిత కరెంటు దళితవాడలో ఇచ్చి దళితుల కుటుంబాల్లో వెలుగులు నింపారని, నవ యుగ అంబేద్కర్ రేగా కాంతారావు అని తెలియ జేశారు. పినపాక నియోజకవర్గంలోని దళితులం దరికీ దళితబంధు ప్రకటించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని, రేగా కాంతారావుకు మద్దతుగా నిలిచి వెలివాడల్లో వెలుగులు నింపేందుకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలవల నగేష్, అమృత రావు, రాజశేఖర్, కార్తీక్, శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు, సోంపల్లి గ్రామ వాసులు తదితరులు పాల్గొన్నారు.





## వనమా గెలుపునకు ముమ్మర ప్రచారం

### పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జెవీఎస్ చౌదరి

**కొత్తగూడెం, నవంబర్(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని అశోక్ నగర్ పంచాయతీలో మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ.. బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జెవీఎస్ చౌదరి అన్న ఆద్వర్యంలో ఆదివారం జోరుగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో భాగంగా కారు గుర్తుకే మన ఓటు గుర్తు గుర్తుంచుకో కారు గుర్తుంచుకో అంటూ యూత్, మహిళలు అధికసంఖ్యలో పాల్గొని కారు గుర్తుకే ఓటు వేస్తామని ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ, ఎంపిటిసి బాబూరావు, కొల్లు కొండలరావు, కొల్లు సంపత్, కొల్లు సంతోష్, సాగర్, రఘు, టింక్, రమ, సుభద్ర, గౌతమి, లీల, విజయ, శిరీష, రజినీ, రాణి, చిట్టెమ్మ నరసింహారావు సత్యవతి, సుజాత, రాద, మమత, సరళ, శారద తదితరులు పాల్గొన్నారు.




## మున్నూరు కాపు కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

**ఇల్లందు,నవంబర్26(కెరటం ప్రతినిధి):**

మున్నూరు కాపు కులస్తులు ఆర్థికంగా,రాజకీయంగా ఎదగాలని ఆ సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బొజ్జాయిగూడెంలో ఎస్ఎస్ గార్డెన్ లో కార్తీక మాస మున్నూరు కాపు వన మహొూత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్నూరు కాపు కులస్తులు ఐక్యతతో ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు భవనం కొరకు హైదరాబాదులోని కోకాపేటలో ఐదెకరాల స్థలము,రూ. 5 కోట్ల నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. తెలంగాణలో రానున్న ప్రభుత్వంతో చర్చించి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మహిళలు,చిన్నారుల ఆటపాటలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు,కులస్తులు పాల్గొన్నారు.

## వ్యాపారుల జీవితాల్లో

# భరోసాను కల్పిస్తాం

- హెూల్ సేల్ మార్కెట్ వ్యాపారస్తులకు,సంతలో మౌలిక సదుపాయాలు ఇప్పిస్తాం
- బీఎస్పీ కొత్తగూడెం అభ్యర్థి కామేష్



**కొత్తగూడెం, నవంబర్ 26(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం లో ఏ పార్టీ అధికారంలో వచ్చినా,ఏ ఎమ్మెల్యే ఉన్నా వ్యాపారస్తుల జీవితాలకు భరోసా కల్పించలేకపోతున్నారని బీఎస్పి కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన వారాంతపు సంత ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ అదివారం తెల్లవారుజామునే చిన్నాచితక వ్యాపారులు కొత్తగూడెంలోని సంత ప్రాంతానికి చేరుకునే వారిని అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చి వ్యాపారాలు చేసుకుందామనుకునే వారి పట్ల ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించిందని ఆరోపించారు. గతంలో హెూల్ సేల్ కూరగాయల వ్యాపారం నిర్వహించే వారి కోసం సెవెన్ హిల్స్ ప్రాంతాన్ని కేటాయించాలని గుర్తు చేశారు. కరోనాను సాకుగా చూపించి హెూల్ సేల్ వ్యాపారులను సొంత ప్రాంతానికి తరలించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటు హెూల్ సేల్ కూరగాయల వ్యాపారస్తులకు,అటు వారాంతపు సంత నిర్వహించుకునే చిరు వ్యాపారులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా వారి జీవితాలతో ఆడుకున్నారని, ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల వ్యాపారస్తులకు అండదండగా ఉండేందుకు బీఎస్పీ ముందుంటుందని హామీ ఇచ్చారు. వ్యాపారస్తులను ఏటీఎంల చూస్తూ వేళాపాల లేకుండా చందాలు వసూలు చేసే వారి ఆటలికసాగవని చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కూరగాయల హెూల్ సేల్ వ్యాపారులకు,వారాంతపు సంత నిర్వహించుకునే చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును ఏనుగు గుర్తుపై వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాయి,జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,లింగేష్,చేరికల కమిటీ ఛైర్మన్ గుడివాడ రాజేందర్,పోలే కనకరాజు తదితరులు పాల్గొన్నారు.